## JOINT ACTION COMMITTEE OF TEACHERS' ORGANISATIONS- A.P

# JACTO - AP

## ఉపాధ్యాయ సంఘాల సంయుక్త మండలి – ఆంధ్రప్రదేశ్

PRTU STU APTF (257) APTF (1938) APTG APUS PETA HMA APPTA RUPP
TNUS TRTU SGT/BEDAssn RJUP STU(D) SUTA TWTU BTA SC/STUS

STEERING COMMITTEE: P.VENKAT REDDY 9440295265, PUNNA KUMAR 9849295529, SK.ZILANI 9949366608, K.SUBBA REDDY 9440351683, V.R.DESH PANDE 9393003382, P.YUGANDHAR REDDY 9866233899, B.YADAIAH 9393032526, M.SANKAR RAO 9848186001, N.DAMANESHWAR RAO 9885625631, Md.ABDULLAH 9441356456, M.MANIPAL REDDY 9441083620, T.SAIBABA 9177778051, N.RAMANAIAH 9885235482, K.BABU 9908246700


---

గౌరవనీయులైన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, | తేది:19-5-2011
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, | హైదరాబాద్.
హైదరాబాద్ గార్కి

ఆర్యా!

విషయం: విద్య – ఉపాధ్యాయుల రేషనలైజేషన్ – ఉత్తర్వుల సవరణ – మరియు బదిలీ కౌన్సిలింగ్ షెడ్యూలు విడుదల కోరుతూ – జాక్టో పక్షాన ఆందోళన కార్యక్రమాలు – చేపట్టుట – తెలియచేయుట – గురించి.

సూచిక: 1) G.O.Ms.No.55, Edn, Service-III department, dt.23-04-2011.
2) G.O.Ms.No.15, Edn, Ser.III Dept., dt.26-01-2009.

* * *

తేది: 19-5-2011న 19 ఉపాధ్యాయ సంఘాలతో కూడిన ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి "జాక్టో" సమావేశమై ప్రభుత్వం జారీ చేసిన రేషనలైజేషన్ ఉత్తర్వు(సూచిక-1) సహేతుకంగా లేదని ప్రధానంగా ప్రభుత్వ జిల్లా పరిషత్, మరియు మున్సిపల్ ఉన్నత పాఠశాలలను నిర్వీర్యం చేసే దిశగా ప్రతికూల ఫలితాల నిస్తుందని భావించింది. కావున రేషనలైజేషన్ మరియు బదిలీ ఉత్తర్వులను ఈ క్రింది సవరణలు చేయాలని తీర్మానించడమైనది.

1. G.O.Ms.No.103, Edn.Ser.V,Dept., dt.5-8-2005, C&DSE వారి ఉత్తర్వులు Rc.No.90/E1/2/2002, dt.7-6-2002 మరియు విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి 1:35ను (సెక్షన్‌కు) పరిగణనలోకి తీసుకొంటూ ప్రతి మీడియంలో స్టాఫ్ ప్యాటర్న్‌ను, ఉపాధ్యాయుల Work Load నిర్ణయించి ప్రకటించాలి. అనంతరమే రేషనలైజేషన్ చేపట్టాలి.
2. LFL H.M పోస్టులను ఆ జిల్లాలో ఉన్న మొత్తం పోస్టులను విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవరోహణ క్రమంలో పాఠశాలలకు కేటాయించాలి. 80 మంది విద్యార్థుల వరకు పరిమితి విధిస్తూ ఇచ్చిన నిబంధనను తొలగించాలి.
3. విద్యాహక్కు చట్టం RTE 2009 నిర్దేశించిన ప్రకారం (60) మంది విద్యార్థులున్న ప్రతి పాఠశాలకు ఇద్దరు రెగ్యులర్ SGT ఉపాధ్యాయులను నియమించాలి.
4. రేషనలైజేషన్‌లో మిగులు ఉపాధ్యాయులుగా (ఉదా:స్కూలు అసిస్టెంట్(భౌతిక శాస్త్రం) గుర్తించబడిన వారిలో అవసరమైన మేరకు తక్కువ రోల్ ఉన్న పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కౌన్సిలింగ్ ద్వారా సర్దుబాటు చేసి మిగిలిన వారిని యధాతథంగా ఉంచాలి.

Contd.. 2

5. మిగులు ఉపాధ్యాయులను గుర్తించినప్పుడు ఆ పాఠశాలలో పనిచేసిన కాలం కాకుండా, క్యాడర్ సీనియారిటీని పరిగణన లోనికి తీసుకోవాలి.

6. ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా రేషనలైజేషన్ చేయాలి.

బదిలీ కౌన్సిలింగ్

1. ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి. కౌన్సిలింగ్ స్ఫూర్తికి భిన్నంగా ప్రభుత్వం చేస్తున్న బదిలీలను నిలుపుదల చేయాలి.

2. నెలా నెలా పదోన్నతుల ద్వారా 2009 అక్టోబర్ నుండి భర్తీ గావించిన స్థానాలను, ప్రభుత్వం ప్రత్యేకంగా బదిలీల ద్వారా భర్తీ చేసిన స్థానాలను బదిలీ కౌన్సిలింగ్‌లో ఖాళీలుగా ప్రకటించాలి.

3. G.O.Ms.No.15 Edn.,Ser.II/Dept., dt.26-1-2009 లోని 20వ నిబంధన Performance Parametres గా సూచించిన అంశాలలో నిర్దిష్టత, ఖచ్చితత్వం లోపించినందున ఆ నిబంధనను పూర్తిగా తొలగించాలి.

4. 2006లో ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ కౌన్సిలింగ్ జోనల్ స్థాయిలో జరిగినందున, ఇతర జిల్లాలకు వెళ్ళి గత 5సం॥లుగా సుదూర ప్రాంతాలలో పనిచేస్తున్న H.Mలను స్వంత జిల్లాకు బదిలీ అవకాశము కల్పించాలి.

5. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వారు పని చేస్తున్న మేనేజ్‌మెంట్‌లోనే సాధారణ బదిలీ అవకాశము కల్పించాలి.

6. రేషనలైజేషన్‌లో మిగులుగా తేలిన ఉపాధ్యాయుల వివరాలు బదిలీలకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల పాయింట్ల వారి పట్టిక, ఖాళీల వివరాలు, పారదర్శకంగా తగినంత ముందుగా ప్రకటించాలి. అభ్యంతరాలకు తగినంత సమయమిచ్చి తుది జాబితాను తయారు చేయాలి. వీటిని ఎట్టి పరిస్థితి లోనూ కౌన్సిలింగ్ జరిగే సమయంలో మార్చరాదు. అందుకు నిర్దిష్ట ఆదేశాలను ఇవ్వాలి.

7. 2009 జనవరి, ఫిబ్రవరిలో ప్రమోషన్స్ పొందిన ఉపాధ్యాయులకు బదిలీ కౌన్సిలింగ్‌లో అవకాశం కల్పించుట.

8. JAC మరియు JACTO లతో కుదిరిన ఒప్పందాలపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి.

9. అంతర్‌జిల్లా బదిలీలను చేపట్టి షెడ్యూలును వెంటనే ప్రకటించాలి.

పైన పేర్కొన్న సవరణలతో రేషనలైజేషన్ మరియు బదిలీ ఉత్తర్వులను సవరించాలని డిమాండ్ చేస్తూ తేది:21-5-2011న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాలను "ముట్టడి" చేయాలని, ప్రభుత్వం స్పందించనిచో తేది:25-5-2011 పాఠశాల విద్యాసంచాలకుల వారి (C&DSE) కార్యాలయమును "ముట్టడి" చేపట్టాలని JACTO నిర్ణయించింది.

కావున తక్షణము ఈ సమస్యలపై స్పందించి ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకై మరియు ఉపాధ్యాయులలోని ఆందోళన తొలగించి న్యాయము చేయవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

స్టీరింగ్ కమిటీ సభ్యులు

(వి.వెంకటరెడ్డి) (ప్రసన్న కుమార్.) (షేక్ జిలాని) (కె.సుబ్బారెడ్డి) (పి.యుగంధర్ రెడ్డి) (ఎం.ఎ రహీం)

(ఎల్.కె.చిన్నప్ప) (బి.యాదయ్య) (యస్. దమవేశ్వరరావు) (మహమ్మద్ అబ్దుల్లా) (మదిపాల్‌రెడ్డి)

(హనుదేవరావు) (కె.బాబు) (బి.రవీందర్) (కత్తి నరసింహారెడ్డి) (కె.వేణుగోపాల్)